క్లుప్తంగా

హనుమాన్ ఆలయంలో అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న లతాశ్రీ, శ్రీశైలంగౌడ్ దంపతులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో గురువారం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా గిరీష్ నాయర్ గురుస్వామి హాజరయ్యారు. భక్తులకు కౌన్సిలర్ లతాశ్రీ, శ్రీశైలం గౌడ్ దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్, పినబాక ప్రభాకర్, బాల్‌రెడ్డి, రాజు, శంకర్, శివ, శేఖరప్ప, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

షాద్‌నగర్: భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలను గురువారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పరిగి రోడ్డులోని సత్యసాయి సేవా మందిరంలో సేవా సమితి కన్వీనర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. తెల్లవారు జామున సుప్రభాతం, మహానగర సంకీర్తన, అన్నదానం వంటివి చేశారు. పట్టణంలోని జియాన్ పాఠశాలలో సేవాదళ్ సభ్యులు విద్యార్థులకు శ్లోకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సాయంత్రం భజన, ఊయల సేవ, మహామంగళహారతి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు

ఎంపీపీ ఎల్లగనమోని రవీందర్‌యాదవ్



మాట్లాడుతున్న రవీందర్ యాదవ్

కేశంపేట: కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంపీపీ ఎల్లగనమోని రవీందర్ యాదవ్ అన్నారు. ఎంపీటీసీలుగా గెలువలేని వారు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌పైన విమర్శలు చేస్తున్నారన్నారు. మండల పరిధిలోని సంగెం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ 60 ఏళ్లుగా అధికారంలో ఉండి అభివృద్ధి చేయని వారు మళ్లీ ఏముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, వేణుగోపాలచారి, కృష్ణ యాదవ్, తిరుమలేశ్ గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలిచేదెవరు.. ఓడేదెవరో!

- కొనసాగుతున్న ప్రచార హోరు
- ఏ పార్టీ నేతలొచ్చినా బ్రహ్మరథం పడుతున్న కార్యకర్తలు
- సభలు, సమావేశాలకు తరలివస్తున్న వేలాదిగా జనం
- ఓటర్ల నాడి పసిగట్టలేకపోతున్న నేతలు
- అయోమయంలో అభ్యర్థులు



కొందుర్గు: నామినేషన్ల అనంతరం వివిధ రాజకీయ పార్టీల నేతలు గ్రామాల్లో తమ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ప్రచార రథాలు, ఎన్నికల హామీలు, ఓటర్లను ఆకట్టుకునే విధంగా పాటలతో నాయకులు ముందుకుసాగుతున్నారు. గ్రామాలకు వెళ్లే నేతలకు కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

ప్రచారంలో భాగంగా ఏ పార్టీ నాయకులు సభలు, సమావేశాలు ఏర్పాటుచేసినా వేలాదిగా జనం తరలివెళుతున్నారు. దీంతో ఆయా పార్టీల నేతలు ఓటర్ల నాడి పసిగట్టలేక పోతున్నారు. ఓటరు తీర్పు ఎలా ఉంటుందోనని అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

ఎన్నికల సర్వేలే దిక్కు..

చివరకు ఎన్నికల కోసం అభ్యర్థులు చేయించుకున్న సర్వేలే దిక్కయ్యాయి. ఈ సర్వే ఫలితాలతో కొందరు నేతలు ప్రచారంలో దూసుకపోతున్నారు. సర్వేకోసం వివిధ ప్రచార సాధనల నిర్వాహకులు, ఎగ్జిట్‌పోల్ సర్వేలు ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతూ మాట్లాడితే ఆ పార్టీకే అనుకూలంగా ఓటరు మాట్లాడటం గమనార్హం. దీంతో ప్రస్తుతం ఎన్నికల ఫలితాలపై వివిధ సంస్థల నిర్వాహకులు చేపట్టిన సర్వేలను నమ్మలేమని కొందరు నేతలు చెబుతున్నారు.

ఖరీదైన రాజకీయం..

ఒకప్పుడు ఎన్నికల్లో పోటీచేయడం చాలా సులువుగా ఉండేది. భారీగా డబ్బు ఖర్చు పెట్టాల్సిన పని లేదు. అంటే నామమాత్రంగా డబ్బులు ఖర్చుపెడితే సరిపోయేది. కానీ ప్రస్తుతం పోటీచేయాలంటే ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గానికొస్తే అధికార బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తిరిగి బరిలో ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నుంచి కె శంకరయ్య, బీజేపీ నుంచి అందె బాబయ్య, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చిహ్నంతో విష్ణువర్ధన్ రెడ్డి, ఇక బీఎస్పీ నుంచి ప్రశాంత్ కుమార్, డీఎస్పీ నుంచి భిక్షపతి పోటీలో ఉన్నారు.

మహిళలే టార్గెట్..

అన్ని పార్టీల నాయకులు గ్రామాల్లో మహిళలనే టార్గెట్ చేస్తూ తమ ప్రచారాన్ని సాగిస్తున్నారు. గ్రామాల్లో అభ్యర్థులు ప్రచారానికి వస్తే ప్రచారంలో పాల్గొన్న మహిళలకు రూ. 300, సభలు, సమావేశాలకు వెళితే రూ. 500వరకూ చెల్లిస్తున్నట్లు సమాచారం. గతంలో ఓ పార్టీ ప్రచారానికి వెళ్లిన వారు మరో పార్టీ ప్రచారానికి వెళ్లడానికి వెనుకడుగు వేసేవారు. కాని ప్రస్తుతం అన్ని పార్టీల ప్రచారానికి జనం వెళ్తున్నారు. ఓటు గురించి ఏ పార్టీ నేత అడిగినా మా ఓటు మీకే అంటూ చెబుతున్నారు. ఇక సభలు, సమావేశాలకు వెళ్లే పురుషులకు బీరు, బిర్యాని అంటూ బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇంత ఖరీదైన రాజకీయ చదరంగంలో గెలిచెదెవరో..ఓడేదెవరో వేచి చూడాల్సిందే..



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి భారీగా ఇతర పార్టీల నాయకులు చేరుతున్నట్లు షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో కుమ్మరిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సునిగంటి దామోదర్‌రెడ్డి, కొత్తపల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు అవినాశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు ఏ ఒక్క మంచి పని చేయలేదని మండిపడ్డారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, కేతన రమేశ్, రమేశ్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి

- పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య



హిమాయత్‌నగర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

మొయినాబాద్‌రూరల్: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని రాష్ట్ర పీఆర్టీయూ అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి అధ్యక్షతన స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులకు తొలి మెట్టు పాఠశాల అని చెప్పారు. గురువును మించిన దైవం లేదని సూచించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం తథ్యం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలే రక్ష
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- పలు గ్రామాల్లో నాయకుల ఇంటింటి ప్రచారం



శంకర్‌పల్లి: శేరిగూడలో మాట్లాడుతున్న కాలె యాదయ్య



చేవెళ్ల: మీర్జాగూడలో ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ భీమయ్య

చేవెళ్ల: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం, చేవెళ్లలో ఎమ్మెల్యే కాలె యాదయ్యలు హ్యాట్రిక్ విజయం తథ్యమని బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు పి.ప్రభాకర్‌లు పేర్కొన్నారు. గురువారం దామరగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, అనిల్‌కుమార్, అంజయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. పార్టీలో చేరిన వారిలో డప్పు రాజు, రవి, మహేందర్, శ్రీకాంత్, నవీన్, నరసింహా, ప్రకాశ్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

మీర్జాగూడలో ఇంటింటి ప్రచారం..

మీర్జాగూడ గ్రామంలో సర్పంచ్ భీమయ్య కాలె యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు.

శంకర్‌పల్లి: సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎన్నికల్లో గెలిపిస్తాయని, తమ పార్టీకి రక్షగా ఉన్నాయని, ప్రతీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. గురువారం శంకర్‌పల్లి మండలంలోని లబ్బుర్మరెడ్డిగూడ, శేరిగూడ, సంతోశ్‌పల్లి, అంతప్పగూడ, పర్వేద, రామంతపురం, సింగాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలనే కోరుకుంటున్నారన్నారు. రైతుల సంక్షేమానికి రైతు బంధు, రైతు బీమా, ఏ రాష్ట్రంలో లేని విధంగా కళ్యాణ లక్ష్మీ, శాదీముబారక్, పేదింటి యువతుల వివాహాలకు రూ. 1,00,116 అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, గుడిమల్కాపురం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్, పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజులరవియాదవ్ పేర్కొన్నారు. హిమాయత్‌నగర్ బీసీ కాలనీలో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, గిరి, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో పల్లెలు అభివృద్ధి

- మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డి



కంసాన్‌పల్లి ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు

షాద్‌నగర్: బీఆర్ఎస్ హయాంలో పల్లెలు అభివృద్ధి చెందాయని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కూడా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ నేతలు కంసాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ బసిరెడ్డి పద్మ, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పల్లెలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. పల్లెల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారన్నారు. దీంతో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పల్లెలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ యాదయ్య, బాలవర్ధన్‌రెడ్డి, సలీం, లింగమయ్యగౌడ్, విజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నగర్ కాలనీలో ప్రచారం..

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తరఫున బీఆర్ఎస్ నేతలు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సర్వర్‌పాషా, జీటీ శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, మధు, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

- గడపగడపకు కాంగ్రెస్
- జోరుగా ప్రచారం



మొయినాబాద్‌రూరల్: జీవన్‌గూడలో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి

చేవెళ్ల: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మల్లేశ్, ఏబీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పేర్కొన్నారు. మూడిమ్యాల, చేవెళ్ల, ఇబ్రహీంపల్లి తదితర గ్రామాల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలు, మాయమాటలతో జనం విసిగిపోయారన్నారు. వారు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ పేదలకోసం పనిచేసే వ్యక్తి అని ఆయనను గెలిపించుకుంటేనే రాబోయే ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుశాంత్, భాను, మాధవ్‌రెడ్డి, ఎంపీటీసీ సూర్యపేట స్వరూప, వాజిద్, పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: గెలుపే లక్ష్యంగా అందరు కష్టపడి పని చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్కెపల్లి, జీవన్‌గూడ గ్రామాల్లో అధ్యక్షులు నాలేటి రాజేశ్ పామెన భీమ్‌భరత్ తరఫున జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని వారు విమర్శించారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. రమేష్, రాజేష్, రవీందర్, అనిల్, మల్లేష్, రాజేందర్, స్వామి, శ్రీనివాస్, మహమూద్, పాల్గొన్నారు.



ఈవీఎంలను పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్

ఈవీఎంల పరిశీలన

చైతన్యపురి: తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ ఆధ్వర్యంలో ఈవీఎంల కమిషనింగ్ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ రామ్‌కుమార్ సథురప్పన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఈఆర్ఓ రవీందర్‌కుమార్, ఏఆర్ఓలు అరుణకుమారి, దశరథ్ తహశీల్దార్ సునీత, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన హోం ఓటింగ్

లింగోజిగూడ: పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయలేని 80 ఏళ్లు దాటిన వయోవృద్ధులు, వికలాంగులకు నిర్వహించిన ఇంటి వద్దే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారంతో ముగిసింది. 388 మంది వృద్ధులు, దివ్యాంగులు 33 మంది ముందస్తు ఓటు కోసం దరఖాస్తు చేసుకోగా, ఇందులో 373 మంది వయోవృద్ధులు, 33 మంది దివ్యాంగులు ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా 631కి గాను 491మంది వినియోగించుకున్నారు.

బీజేపీకి అధికారం వస్తే బీసీ సీఎం

- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
- పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం



మొయినాబాద్‌రూరల్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



మొయినాబాద్: మంగళహారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

మొయినాబాద్‌రూరల్: తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకొస్తుందని, బీసీ అభ్యర్థినినే సీఎంగా చేస్తారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. గురువారం మండల పరిధిలోని ముర్తుజాగూడ రెవెన్యూ పరిధిలో గల వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ మంచి నిర్ణయం తీసుకొని బీజేపీకి మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో పార్టీ కోసం దళితులు, బీసీలు ఏకమై బీజేపీని గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సనివెల్లి ప్రభాకర్ రెడ్డి, గుండాల గోపాల్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మదిలెటి మాదిగ, వనం నర్సింహ్మ మాదిగ, కాసారం శంకర్‌రావు మాదిగ, కాడిగళ్ల ప్రవీణ్‌కుమార్ మాదిగ, బ్యాతల శివశంకర్, మధుమాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థినే సీఎంగా చేస్తారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు, అప్పోజీగూడ, చందానగర్, మోత్కుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ పాలన సాగిస్తూ ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నారన్నారు. కేంద్రంలో మోదీ పాలన బాగుందని, రాష్ట్రంలో కూడా డబులింజన్ సర్కార్ వస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సనివెల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు గున్నాల గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్, సర్పంచ్ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

మొయినాబాద్: ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు వనం నర్సింహా అన్నారు. మొయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించడం వల్ల జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బీజేపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. అందులో భాగంగానే చేవెళ్ల ఎమ్మెల్యేగా కేఎస్ రత్నంను గెలిపించేందుకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మద్దిలేటి మాదిగ, శంకర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక...

అప్పోజీగూడ సర్పంచ్ గొర్కంటి రాజు బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం...

శంకర్‌పల్లి: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని కేఎస్ రత్నం అన్నారు. మండలంలోని పర్వేద మాజీ సర్పంచ్‌లు బుచ్చిరెడ్డి, వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగయ్య, వార్డు సభ్యులు, అనుచరులతో సుమారు 200మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి కేఎస్ రత్నం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండ ఎగురవేయడం ఖాయమన్నారు. ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేశ్, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహా పాల్గొన్నారు.